ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 20.06.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి 2 రోజుల పాటు జమ్ము కాశ్మీర్ లో పర్యటిస్తారు.
2. కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో ప్రభుత్వం ఐదు ప్రధాన నిర్ణయాలు తీసుకుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడంలో **PSU** బ్యాంకులు ముఖ్యమైన పాత్రను పోసిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రశంసించారు.
4. ఐసీసీ పురుషుల టీ 20 క్రికెట్ ప్రపంచకప్ - సూపర్ 8 రౌండ్లో ఈరోజు రాత్రి 8 గంటలకు భారత్-ఆఫ్ఘనిస్థాన్ జట్లు తలపడతాయి.

**PM-JK VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి 2 రోజుల పాటు జమ్ము కాశ్మీర్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జమ్ము కశ్మీర్ లో 15వందల కోట్ల రూపాయల విలువైన 84 ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈరోజు శ్రీ నగర్ లో జరిగే యువతకు సాధికారత జమ్ము కశ్మీర్ పరివర్తన కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొంటారు. ప్రభుత్వ సేవలలో ఎంపికైన 2వేల మందికి ఈ సంధర్బంగా నియామక పత్రాలను అందచేస్తారు. 1,800 కోట్ల రూపాయలతో వ్యవసాయ అనుబంధ రంగాలలో పోటీ తత్వాన్ని పెంచే ప్రాజెక్టును ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. రేపు శ్రీనగర్ లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు.

**NSD**

**PM-NALANDA:**

బీహార్ రాజ్గర్ లోని నలంద విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఒక మొక్కను నాటారు . ప్రాచీన నలంద విశ్వవిద్యాలయానికి సంబంధించిన విశేషాలను ఆర్కె లాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, పాట్నా సర్కిల్ పురాతత్వ విభాగధిపతి గౌతమి బట్టా చార్య ప్రధానమంత్రి కి వివరించారు. అంతకు ముందు ప్రధానమంత్రి ఎక్స్ లో ఒక పోస్ట్ పెడుతూ.. మన విద్యా రంగానికి ఇది ఒక ప్రత్యేక రోజని పేర్కొంటూ నలంద విశ్వవిద్యాలయం మన గత చరిత్ర వైభవానికి ఒక ప్రతీక అని , యువత విద్య అవసరాలను ఈ విశ్వవిద్యాలయం తీర్చగలరని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ , బీహార్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ , ముఖ్యమంత్రి నితీష్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, విజయ సిన్హా లు పాల్గొన్నారు . 17 దేశాలకు చెందిన విదేశీ రాయబారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన ప్రాంగణంలో అలనాటి ఆశ్రమ విద్య సంస్థల శిథిలాలను అలాగే ఉంచారు . ఇందులో స్తూపాలు , ఆలయాలు, స్థలాలు గృహ సముదాయాలు విద్యాలయాల శిథిలాలు ప్రస్తుత క్యాంపస్లో మనం చూడవచ్చు.

NSD

**CABINET DESISSIONS:**

కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో ప్రభుత్వం ఐదు ప్రధాన నిర్ణయాలు తీసుకుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... 14 పంటలకు కనీస మద్దతు ధర పెంపు , మహారాష్ట్రలోని వధావన్ ఓడరేవు అభివృద్ధి, గుజరాత్, తమిళనాడులో మొదటి ఆఫ్షోర్ విండ్ టెర్మినల్ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు . అలాగే వారణాసి విమానాశ్రయం అభివృద్ధి , నేషనల్ ఫోరెన్సిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకం కోసం ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందన్నారు. 2024-25 కోసం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను మంత్రివర్గం ఆమోదించిందని, వరి, పత్తి, మినుములు, పప్పుధాన్యాలు, నూనె గింజలకు కనీస మద్దతు ధర గణనీయంగా

పెరగడంతో  రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మహారాష్ట్రలోని వధావన్‌లో ఆల్ వెదర్ గ్రీన్‌ఫీల్డ్ పోర్టును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ఈ ఓడరేవు పూర్తయితే ప్రపంచంలోని టాప్ 10 పోర్టుల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పారు. ఈ ఓడరేవును రెండు దశల్లో అభివృద్ధి చేస్తామని , ఈ పోర్టు ద్వారా దాదాపు 12 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి చెప్పారు . దేశంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని , ఈ దిశగా ప్రభుత్వం మొదటి ఆఫ్‌షోర్ విండ్ టెర్మినల్స్ ను అభివృద్ధి చేయాలని నిర్ణయించిందని అశ్విని వైష్ణవ్ చెప్పారు. గుజరాత్ , తమిళనాడులో 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2 వేల 869 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. పర్యావరణ సుస్థిరతకు భరోసానిస్తూ ఈ విమానాశ్రయాన్ని గ్రీన్ ఎయిర్‌పోర్టుగా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే "నేషనల్ ఫోరెన్సిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎన్‌హాన్స్ మెంట్ స్కీమ్" కి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు.

**NSD**

**PM CABINET:**

మంత్రి వర్గం నిర్ణయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని సామాజిక మాధ్యమాల వేదికగా మోడీ పేర్కొన్నారు. వారణాసి విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడం వల్ల ప్రజల జీవితాలు సులభతరం అవుతాయని , కాశీకి వచ్చే యాత్రికులకు సౌకర్యాలు లభిస్తాయని అన్నారు. గుజరాత్, తమిళనాడు తీరాలలో ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్ట్ లను ఆమోదించాలనే క్యాబినెట్ నిర్ణయం దేశంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందిస్తుంద ని, $CO_2$ ఉద్గారాలను తగ్గిస్తుందని మోడీ అన్నారు. మహారాష్ట్రలోని వధావన్‌లో ప్రధాన ఓడరేవును అభివృద్ధి

చేయాలనే నిర్ణయం ఆర్థిక ప్రగతిని పెంపొందించడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

**NSD**

**JAISHANKAR-SRILANKA:**

శ్రీలంకలో పర్యటనలో భాగంగా విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ ఈరోజు కొలంబో చేరుకుంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు వివిధ అంశాలపై శ్రీలంక ప్రభుత్వంతో మంత్రి సమావేశాలు జరుపుతారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశాంగ మంత్రి చేస్తున్న తొలి ద్వైపాక్షిక పర్యటన ఇది.

NSD

**INDIA POST PAYMENTS:**

దేశ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లోని వినియోగాదరులకు సౌకర్యవంతమైన, సులభతరమైన ఆర్థిక సేవలను అందించడానికి నగదు బదిలీలలో గ్లోబల్ లీడర్ అయిన రియా మనీ ట్రాన్స్ ఫర్‌తో - ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ –IPPB భాగస్వామ్యం కుదుర్చుకుందని కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ భాగస్వామ్యం వినియోగదారుల ఇంటి వద్దకే బ్యాంకింగ్ సేవలు అందించడంతో పాటు వారికి అవసరమైన మొత్తాలను విత్‌డ్రా చేసుకునేందుకు వీలు కల్పిస్తుందని ఆ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**PM PSU BANKS:**

బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడంలో **PSU** బ్యాంకులు ముఖ్యమైన పాత్రను పోసిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రశంసించారు. MyGovIndia పోస్ట్‌కు స్పందిస్తూ మోదీ... PSU బ్యాంకుల గణనీయమైన లాభాలు, విజయాల పట్ల మోడీ సామాజిక మాధ్యమ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభాలు దశాబ్దం క్రితం

10 వేల 800 కోట్ల రూపాయల నుండి 2023-24లో 61 వేల కోట్ల రూపాయలకు పెరిగిందని – అదే విధంగా, బ్యాంక్ ఆఫ్ బరోడా 4 వేల 5 వందల కోట్ల రూపాయల నుండి 2023-24 నాటికి 17 వేల కోట్ల రూపాయలకు పెరిగాయని , ఇతర PSU బ్యాంకులు గత పదేళ్లలో గణనీయమైన వృద్ధిని సాధించాయని MyGovIndia పేర్కొంది. అంతే కాకుండా , నిఫ్టీ PSU బ్యాంక్ ఇండెక్స్ గత సంవత్సరంలో 82 శాతం పెరిగిందని , BSE సెన్సెక్స్ ఇండెక్స్ 21 శాతం పెరిగిందని, NIFTY 50 - 25 శాతం పెరిగిందని పేర్కొంది.

**NSD**

**FREE BUDGET:**

2024 -25 సాధారణ బడ్జెట్ కు ముందస్తుగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న ఢిల్లీలో ప్రముఖ ఆర్థిక వేత్తలతో మొదటి దఫా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక శాఖ కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థిక సేవలు, కార్పొరేట్ వ్యవహారాల శాఖల కార్యదర్శులు, ముఖ్య ఆర్థిక సలహాదారు, ఇతరులు హాజరయ్యారు.

NSD

**PREZ-BIRTHDAY**

ఈరోజు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూని ఆకాశవాణి ఈ ఉదయం 8.45 గంటలకు ప్రసారం చేస్తుంది. ఈ ప్రసారాన్ని ఆకాశవాణి గోల్డ్ తో సహా ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్ లలో వినవచ్చు. ఈ ఇంటర్వ్యూని ఆకాశవాణి యూట్యూబ్ ఛానెల్‌తో పాటు సంబంధిత సోషల్ మీడియా ఛానెల్‌లలో కూడా వినవచ్చు.

NSD

**MANN KI BAAT:**

ఈనెల 30వ తేదీన ఆకాశవాణిలో ప్రసారం కానున్న మన్ కీ బాత్ కార్యక్రమం కోసం ప్రజలు తమ ఆలోచనలను సలహాలను తెలియజేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆహ్వానించారు. ప్రజలు వారి సలహాలను mygov ఓపెన్ ఫోరం ద్వారా కానీ , నమో ఆప్ ద్వారా కానీ , రికార్డ్ చేసి మెసేజ్ లను టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800 పంపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి ఈనెల 28 వరకు సలహాలను స్వీకరిస్తారు. ప్రతి నెల రేడియోలో ప్రసారమవుతున్న ఈ కార్యక్రమం ఈ నెల 111వ సంచిక కాగా , మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఇది మొదటి కార్యక్రమం.

**NSD**
**TAMILNADU:**

తమిళనాడులోని కల్లకురిచిలో కల్తీ మద్యం సేవించి 15 మంది మృతి చెందగా , 15 మందికి పైగా కల్లకురిచ్చి , సేలం ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని జిల్లా కలెక్టర్ శ్రావణ్ కుమార్ జత్వాత్ తెలిపారు. చాలా మంది బాధితులు కళ్లు తిరగడం , కడుపు నొప్పి తో బాధపడుతూ ఫిర్యాదు చేశారు. అధునాతన చికిత్స కోసం పది మందికి పైగా సమీపంలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ పుదుచ్చేరికి రెఫర్ చేయబడ్డారు.

NSD

**UGC-NET**

UGC-NET 2024 పరీక్షను ప్రభుత్వం రద్దు చేసింది. యూజీసీ నెట్ పరీక్షలో అవకతవకలు జరిగినట్టు యూజీసీ నిర్ధారణకు రావడంతో పరీక్షల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర విద్యాశాఖ తెలిపింది. తిరిగి పరీక్షను నిర్వహిస్తారు. ఈ పరీక్షలో అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని నిర్ణయించింది.

**PM J&K VISIT:**

Prime Minister Narendra Modi will be on a two-day visit to Jammu and Kashmir beginning today. He will lay the foundation stone and inaugurate

84 major developmental projects valued at more than One Thousand Five Hundred crore rupees in the Union Territory. Mr. Modi will participate in the "Empowering Youth, Transforming J&K" event in Srinagar today. The Prime Minister will also distribute appointment letters to more than 2,000 individuals appointed to government service. He will also launch the Competitiveness Improvement in Agriculture and Allied Sectors Project, worth One Thousand Eight Hundred crore rupees. On 21st June, PM Modi will lead the tenth International Yoga Day celebrations in Srinagar by participating in a yoga session and addressing the gathering.

**CABINET DECISIONS:**

The government has decided to increase Minimum Support Price for 14 crops, develop Vadhavan port in Maharashtra, and develop the first offshore wind terminal in Gujarat and Tamil Nadu. The government has also taken decisions for development of Varanasi airport and National Forensic Infrastructure enhancement scheme. Briefing media in New Delhi yesterday, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the cabinet approved Minimum Support Prices (MSP) for 14 Kharif crops for marketing season 2024-25. He said, significant increase in MSP for Paddy, Cotton, Millets, Pulses, Oilseeds will benefit the farmers. Mr Vaishnaw said, the government has decided to develop an all-weather greenfield port at Vadhavan in Maharashtra. He said, over 76 thousand crore rupees will be spent on building this port. Mr. Vaishnaw said, the government has decided to develop first offshore wind terminals. He said, two projects will be commissioned in Gujarat and Tamil Nadu having 500 mega watt capacities each.

**PM- CABINET**

Prime Minister Narendra Modi has lauded the cabinet decisions. In a series of social media posts, the Prime Minister said, the government is continously taking steps for the welfare of farmers. Mr Modi said, the government is committed to expanding connectivity across the country. He said, development of Varanasi airport will make the lives of people easier and provide convenience to the pilgrims visiting Kashi. The Prime Minister further said, cabinet decision to approve offshore wind projects off the coasts of Gujarat and Tamil Nadu will enhance country renewable energy capacity, reduce $CO_2$ emissions and create numerous jobs. Mr Modi said, decision on developing a major port at Vadhavan in Maharashtra will boost economic progress and also create employment opportunities at a large

scale.

## IPPB

India Post Payments Bank (IPPB) has partnered with Ria Money Transfer, a global leader in cross-border money transfers to provide convenient and affordable doorstep financial services to customers in remote areas across the country. As per the statement released by Ministry of Communications, the partnership between IPPB and Ria will enhance access to banking services at customers' doorsteps, allowing them to withdraw only the amounts they need immediately. The Ministry said this initiative aims to mitigate the previous challenges and risks, fostering true financial inclusion. Through this partnership, the International Inward Money Transfer service will initially be available at over 25 thousand Post Office locations, with an expected reach to over One Lakh locations through the Post Offices.

## S. JAISHANKAR SRILANKA:

External Affairs Minister S. Jaishankar will reach Colombo today as part of his official visit to Sri Lanka. During the visit, Dr. Jaishankar will have meetings with the leadership of Sri Lanka on wide-ranging issues of the bilateral partnership. This will be External Affairs Minister's first bilateral visit after the formation of new government under Prime Minister Narendra Modi.

## PM - PSU BANKS

Prime Minister Narendra Modi has praised the significant role of Public Sector Undertaking (PSU) banks in transforming the banking sector. In response to a MyGovIndia post on social media platform, which highlighted the substantial profits of PSU banks, Mr. Modi underscored their achievements. According to data from MyGovIndia, the State Bank of India (SBI) reported a profit of more than ten thousand 800 crore rupees in 2013-14, which soared to over 61 thousand crore rupees in 2023-24. Similarly, Bank of Baroda's profits rose from over four thousand five hundred crore rupees a decade ago to over 17 thousand crore rupees in 2023-24. Other PSU banks have also demonstrated remarkable growth over the past ten years. Apart from this, the Nifty PSU Bank index surged by 82 percent in the past year, outperforming the BSE Sensex index, which grew by 21 percent, and the NIFTY 50, which increased by 25 percent.

## ESI-WORKERS

16 lakh 47 thousand new workers have been enrolled under ESI scheme in April this year. The Ministry of Labour and Employment has informed that around 18 thousand 490 new establishments have been brought under the social security ambit of the ESI scheme in the same month ensuring social security to more workers. It said that seven lakh 84 thousand employees belong to the age group of upto 25 years while net enrolment of female members were three lakh 38 thousand.

## TAMIL NADU

In Tamil Nadu, 15 people died and more than 15 are undergoing treatment at Kallakurichi and Salem government hospitals after allegedly consuming illicit liquor in Kallakurichi. District Collector Sravan Kumar Jatvath said that the cause of death is yet to be ascertained. Most of the victims had complained of giddiness, stomach pain and irritation in the eyes. More than ten were referred to the nearby Jawaharlal Institute of Postgraduate Medical Education and Research Puducherry for advanced treatment.